

# తీర్థచింత

శ్రీ కాశీభొట్ల సూర్యనారాయణశాస్త్రిగారు

హరహర మహాదేవ్! శంభో శంకరా! నీలకంఠా! మృత్యుంజయా! ఆర్తత్రాణ పరాయణా! ఐశ్వర్య ప్రదాయకా! మహాదేవ్! అంటూ మహేశ్వర దర్శనం కొరకు మానవులందరూ తహతహలాడుతూ తల్లడిల్లి పోతున్నారు. ఎందుచేతనంటే ఆ రోజు మహా శివరాత్రి - కోటప్ప కొండ తీర్థం, ఇంకా వేరే చెప్పాలా? అనేకమంది వృద్ధులూ - విధవలూ - సంతానహీనులూ - సాంగత్యవిముఖులూ - అంధులూ - సంసారపాశబద్ధులూ - దరిద్రులూ - పరమేశ్వర భక్తిపరాయణులూ - వారు వీరనగనేల? ఆబాల గోపాలమూ దైవ దర్శనముకొరకు తపించి పోతున్నారు. యాత్రికులను మూగే వున్నారు పాపం ఘామేదా దొంగలు, వ్యభిచారులూ, జేబు దొంగలూ, కత్తిరిదొంగలు కూడాను.

గర్భగుడి గజంమేర కూడా ఖాళీలేదు నలు వైపులా ఎక్కడ చూచినా నారికేళములతో, కదళీఫలములతో నిండి నయనానందంగావుంది ఈశ్వర శిరస్సు మీదనుండి ప్రవహించే అభిషేకోదకం, క్షీరములూ, బయటకు పోవుటకు బాటలేక నిజంగా గరళకంఠుని శిరములోంచి గంగ ప్రవహిస్తోందా అన్నట్లుగా గర్భగుడి అంతా కలసి పోయింది. నవ కోమలమల్లికా పుష్పాలంకృతమైన ఆ శివలింగము చూపరులకు కనబడకుండునట్లు ఆ పుష్ప సమూహములు తమ తమ సువాసనలను చూపి ఆ శివుని ఆలింగనము చేసికొన్నట్లు వున్నాయి. అచ్చట గీతించే శివగానములు - ఆ నృత్యములూ ఆ జేగంటల జేశబ్దములూ - ఆ కర్పూర హారతీ జ్యోతులూ - ఆహా! నిజంగా ముమ్మూర్తులా ఆ పరమేశ్వరుడు కైలాసశిఖర పరిత్యాగుడై, కరుణమానసప్రపూర్ణుడై, పరిపరివిధములైన వరములను పంచి పెట్టుటకు ఆ దేవాలయమునకు వేంచేసెనా అన్నట్లు మెరసిపోతోంది. ఎందువల్ల? అంతాకనులపండుగ - శివరాత్రి పర్వదినం

ఆ పరమ పవిత్ర భక్త శ్రేణిలో ఈశ్వర దర్శనం కొరకు ముందుకు సాగిపోతోంది ఒక స్త్రీ. ఆమె వితంతువు. మొగము తిలకరాహిత్యమైవుంది అయితే మాత్రం ప్రేక్షక సముదాయానికి ఆమె లావణ్య రేఖలు మిరుమిట్లు గొల్పుచు నూతన వికాసములు కలిగిస్తున్నాయి. ఎందువల్ల ఆమె గమనము, ఆమె కండ్లుతీరు, ప్రకృతిపైని లుపులేనిచూపు, ఆ కేశముల సొగసు, దబ్బపండువంటి పచ్చని చాయ, అంతా కూడితే పాతికేళ్ళపడుచు వేయేందుకు? ఆమెను వర్ణించటానికి జనింపచేసిన బ్రహ్మతరము కూడా కాదేమో! ఆమె రతీదేవిని హాశమార్చి యీ పృథివి మీద పుట్టిందా అన్నట్లు ఒప్పుతోంది. ఆమెను చూచిన చూపరులందరూ మహేశ్వరునిమీద తమ భక్తిమరల్చి ఆ స్త్రీవైపే తదేక ధ్యానంతో చూస్తున్నారు. సువాసనగల పూవును అతిగా ఆఘ్రాణిస్తే సారహీనమై వాడిపోయేటట్లు యాత్రికుల వింత వింతలైన దృష్టిదోషములకు సిగ్గుచెంది వాడిపోయి ముకుళించుకొనిన తన ముఖపద్మమును క్రిందకువాల్చి, యీశ్వర దర్శనం కొరకు

చుట్టు ప్రక్కల ప్రజలచే పడరాని యిక్కట్లుపడి పాపం ఎట్టెట్టో గర్భగుడిలో ప్రవేశించింది ఆఅబల.

'స్వామీ తాము రుద్రపాదాలిచ్చి నన్ను చప్పున పంపించండి తమకెంతోపుణ్యము' అన్నది గద్గదస్వరంతో కదిలే పెదిమలతో.

హడావిడిగావున్న అర్చకుడు హఠాత్తుగా ఆమె మృదు మధురమైన వాక్కులు నాలించి, నఖశిఖ పర్యంతమూ చూచి నిర్ఘాంతపోయాడు.

ఆహా! భక్తులలో గూడా పాపప్రవక్త లున్నారుగదా!

"తొందరపడకండి. చాల హడావిడిగా వుంది" (అని ఆమెతో ఎట్లాగైనా కొంత కాలము వ్యయము చేద్దామని అన్నాడు

'మిమ్మలను ఎక్కడో చూచినట్టు జ్ఞాపకం' (అన్నాడు ఎదురు సమాధానం కొరకు వేస్తూ.)

'మాది కాకినాడ బాబూ - తమరిదివరలో నన్ను చూచారేమో - నన్ను త్వరగా పంపాలి. నేను వూళ్ళోకివెళ్లి బస ఏర్పాటు చేసుకోవాలి' (అంది సుబబుగా)

'నీకు బసకు లోటేమిటమ్మాయీ ఈ ఆలయంప్రక్కనే వుంది మాయిల్లు - జగన్నాధం గారిల్లంటే చెబుతారు. అక్కడ వంటచేసికొని వుండమ్మా' (అని కపట మాటలతో వెళ్లబుచ్చుతూ.)

ఆమె రూపులావణ్యాలు తన మదిలో దిద్దుకుంటూ విడిచిపెట్టలేక చిట్టచివరకు రుద్రపాదాలిచ్చి ఆమెను పంపేసాడు పశుకాముడు. ఇదివరకు తన్నెరిగిన వాడేమోనని భ్రమచెంది అర్చకుడింటిని అడుగుతూ వెళ్లింది మాలతి. మాలతి సౌందర్యాన్ని మనస్సులో జపిస్తూ నిర్జీవ ప్రతిమలాగ నిలబడి పోయాడు జగన్నాధం.

'అమ్మగారూ - అమ్మగారూ' (అంటోది తలుపు తట్టుతూ)

'అమ్మా తలుపు తియ్యరూ' (అంది మరల నెట్టుతూ)

'ఎవరువారు?' అని తలుపుతీసి బయటకొచ్చింది జగన్నాధుని భార్య కాంతం.

'నేనే తల్లీ! మాది కాకినాడ. యీ రోజు తీర్థానికి వచ్చాను. ఏకాకిని - పచనం చేసుకుంటానికి కాస్త చోటు యిప్పిస్తే. మళ్లీ తెల్లవారి ఝామున వెళ్లిపోతాను. దయవుంచి (అని చెప్పబోతోంటే పాపం మాలతిని చూడగానే కాంతం మనస్సు కరిగిపోయింది.)

'సరేలే అమ్మా! ఆగదిలోవుండు. మరేమీ పరవాలేదు' (అని ఒక గదిని చూపింది.) అందులో ప్రవేశించింది మాలతి.

కాంతం మాలతికి వంటచెరుకు, సామాను యిచ్చింది. సాటిస్త్రీ కాబట్టి 'ఇంకా ఏమైనాకావలిస్తె అడుగమ్మా సిగ్గుపడక' అని వెళ్లిపోయింది.

'ఏమీ అక్కర్లేదు అమ్మగారూ - ఒంటి దాన్ని' అని అంది మాలతి. కొంతసేపటికి వంటతయారు చేసికుని భోజనం ముగించుకుంది. ప్రపంచంలోని పలురకములైన శివభక్తులను పరిశీలిస్తూ క్రమేపీ పశ్చిమాద్రిలో నిదురించాడు ప్రభాకరుడు.

రాత్రి ఎనిమిది గంటలయింది.

అలసి, సొలిసి నింపాదిగా కాళీచేసుకుని ఆకలంటూ అరుస్తూ వచ్చాడు అర్చకుడు.

'ఓయ్ - నిన్నేనోయ్' ఇదిగో యిటు చూడూ! చనిమిడి తరువాత తయారు చేయవచ్చును కాని ముందు నా ఆకలి తీర్చాలి. లేకపోతే ఆగలేను - నిన్నే' అంటున్నాడు నిప్పులు చెదరగొడుతూ.

'పోనీలెండి. తరువాత చేస్తాను. పోయి విస్తరాకు తెచ్చుకోండి' అంది భార్య కాంతం.

"బాగానే వుంది స్వర్గానికి పోయినా సవితిపోరు తప్పదన్నట్లు .." అని సణుక్కుంటూ "ఏమో ఆ గదిలో ఏ క్రూర జంతువులున్నాయో యీఅర్థరాత్రివేళ" అంటూ మాలతి వున్న గదిలోనికి వెడతాడు.

అంతట్లోకే మాలతి పసిడి నిగ్గులను గది నిండా పార జల్లుతూ, తన నేత్రద్వయాన్ని మూసికొని - ఊర్ధ్వపుండ్రాన్నిధరించి 'శివోహం' అంటూ నిజభక్తిని విరజిల్లుతూ దీక్షామగ్నురాలై వుంది.

ఆది చూచి జగన్నాథం కామాంధుడై "ఏంశివోహం! ఆశ్చేవాడా! తీర్చేవాడా! ఓహో! ఏమి రూపు, ఏమి లావణ్యము. ఏమి సొగసు. ఆహా ఏమి లలాటము. అరెరే? ఏమిటి! త్రియంబకమా! - వితంతువా - సువాసినికాదూ. హరహరా - భరింప జాలను చూడలేను" అంటూ కేకలు వేస్తూ మైమరచి వంటింట్లోకి వెళ్లాడు.

'ఏంభరింపజాలరూ - అంతఆకలిగావుందేం - కూర్చోండి వడ్డిస్తా' (అంది అదుర్దాగా కాంతం వడ్డిస్తూను.)

జగన్నాథం భోజనం చేస్తూన్నాడేకాని ఆ జవ్వని మీదే వుంది అతని ధ్యానం

'అవును గాని యివ్వాళ ఎవరైనా ఒక అమ్మాయి వచ్చిందా మనయింటికి?" అన్నాడు జగన్నాథం యెఱుగని వానివలె.

'వచ్చింది పాపం మీపేరు చెప్పుకుంటూను. ఆ గదిలో వుంది. రేపు వుదయంవరకు వుంటానంది.' (అంది కాంతం)

'అవునులే ఆ అమ్మాయిని యిదివరకుచూచినట్టు జ్ఞాపకం. ఇందాక దేవాలయంలోకి వచ్చింది. బాగుంటుందా పాపం! ఒక్కతే - ఆడది - సాటి అయిన పిల్ల. అవునుగాని మజ్జిగ పొయ్యి. మరచి పోయి లేస్తున్నాను మాట్ల సందడ్ని' అని భోజనంచేసి చెయ్యి కడుక్కుంటాడు.

తాంబూలం సేకరిస్తూవుండగా గడియారం 10 గంటలు కొట్టింది. జగన్నాథం మనస్సులో కామంతో పేర్కొన్న కారుమేఘాలు చీకట్లు వెదజల్లుతూ, భీకరమైన ప్రణయ ధ్వనులతో మార్మోగుతున్నాయి. కాంతం, పిల్లలూ కదల కుండా నిదురించారు.

జగన్నాథం గదికవాటం తెరచి మాలతివున్న ప్రదేశం వద్దకు వెళ్లాడు. 'అమ్మాయీ - అమ్మాయీ' అనిపిలిచాడు తన్మయత్వంగాను.

'ఏం బాబూ యిల్లావచ్చారేం..' అంది జఠుపుతో జలదరించే శరీరంతో—

'అబ్బే ఏమీలేదు. నీతో మాట్లాడదామంటే పగలంతా తీరికేలేదు అన్నట్టు నిన్నెకడో చూచినట్టు జ్ఞాపకముందే చెప్మా' అన్నాడు లేని చుట్టరికం పెడుతూ—

'నన్ను కాకినాడలో గాంచి వుంటారు బాబూ' అంది ఏకాకి పాపం!

"అంతే! నీ పేరమ్మా!?"

'నాపేరు మా . ల తి' అంది వుట్టిపడే దుఃఖంతో.

'మాలతీ! విచారిస్తావేం - అన్నట్టు జపమాచరించే టప్పుడు మనవర్ణంలో సువాసినులు.. త్రియంబకం .. ధరి స్తారా?'

'బాబుగారూ - ప్రొద్దు పోయింది . నిదుర వేళైంది. క్షమించివెళ్లి నిదురించండి' అని కటకటం పడుచూ కంట నీరు పెడుతుంది మాలతి.

'మాలతీ! చింతిస్తావేం పాపం' మాలతి వితంతువని గ్రహించి - "వితంతువా! భగవంతుడా - జాలిలేదు - కురూ పినిగాదుకదా ..నీకు ఏల బుద్ధి లేదు - ఆమె పసిడి నిగ్గుల సౌందర్యాన్ని చూచి సహించలేక నీకడుపున పెట్టుకున్నావ్ మాలతీ ధవుడ్ని - ఇదా నీ ఉదారం - ఆహా! ఏమి సృష్టి హాహాహా!" (అని విరహతాపంతో పశుబలం ప్రయోగిస్తూ)

'మాలతీ యిటు చూడు - ఏదీ చంద్ర బింబము లాంటి నీవదనం' అని సమీపిస్తూ "ఏమి నీరూపు లావణ్యము" ఏమో చెప్పబోతాడు.

'ఛీ! పశుకాముడా! దూరముగా తొలగిపో - ఇదా నీ ఆకాంక్ష - ఆడుదానిని అంటుకున్న హస్తాలు అగ్నిపాల వుతాయి. పో - నిన్నే' (అని విలపిస్తుంది) ఆ దుర్మార్గుడు వినక 'ఏది నీ అధరామృతం - ఒక్కసారి ఇటురా మాలతీ - నీబాహు లతా జాలములో నన్ను క్షణకాలం బంధించు - నీ ప్రణయ సౌఖ్యము పొందని పురుషు డీపృథివి మీద నిలువజాలడు. ఆలింగనము' అంటూనే ఆమెను జేర బోతాడు.

45-వ పేజీ చూడుడు